# కల్లోల గౌతమి



**సాయంత్రం** ఆరు గంటలు కావచ్చింది. పడమట సంధ్యారాగం పరుచుకుంటూంది. కుడి ఎడమల ఎటు చూచినా విస్తారమయిన ఇసుక తిన్నెలు.

నా అన్వేషణ ఇంకా పూర్తి కాలేదు. ఇప్పట్లో పూర్తి అవుతుందన్న ఆశకూడా కనిపించలేదు. అలిసిపోయాను.

చరిత్ర కథాసాగరం. భారతదేశం కథలకు పుట్టినిల్లు. ఇంక ఆంధ్రదేశ చరిత్రకథా సరిత్సాగరమే!

గోదావరి నది ఆంధ్రదేశ సంస్కృతికీ, తెలుగు జాతి చరిత్రకూ సాక్షి. ఈ దేశంలో జరిగిన ఎన్నో అద్భుతమైన కథల్ని తనలో దాచుకుని మౌనంగా ప్రవహిస్తూంది.

రెండు రోజుల క్రితం శర్మ విజయవాడలో కనిపించి పాత బడిపోయిన ఒక రాగిరేకును నాకిచ్చి చదవమన్నాడు. దానిమీద బ్రాహ్మీ లిపిలో కొన్ని అక్షరాలు ఉన్నాయి. వాటిని చదువుతూ ఉంటే నాకు శరీరం గగుర్పొడిచింది. అదొక అద్భుతమైన కథలోని భాగం.

"యజ్ఞదత్తుని మరణానంతరం గౌతమి విజృంభించింది. తన తండ్రి మరణానికి కారకుడైన మాధవశర్మ రక్తంతో గౌతమి నదికి తర్పణం ఇస్తానని ప్రతిజ్ఞ చేసింది. గౌతమి నదికి ఉత్తరాపథం వరకూ చొచ్చుకుని వచ్చిన రక్తపిపాసులూ, రాజ్యకాంక్షాపరులూ, యుద్ధ తంత్రజ్ఞులూ అయిన ఆర్యుల్ని ఆమె ఎదిరించింది. ద్రావిడ జాతి అంతా ఆమె నాయకత్వంలో ఒక తాటిమీదికి వచ్చినాయి.

గౌతమి కల్లోల గౌతమి అయింది.

చరిత్రలో మరొకమారు ఆర్య—అనార్య సంగ్రామం ప్రారంభమయింది. మహా గణతంత్ర పరిషత్తు..."

ఆ తరవాతి కథని చిలుము తినివేసింది. అది ఐదవ నంబరు కల రాగిరేకు.

అంటే ఇలాంటివే మరొక నాలుగు రేకుల మీద ఇదే కథ వ్రాసి ఉంది. దీని తరవాతకూడా ఇంకా చాలా కథ ఉండి ఉండాలి.

'శర్మగారూ! మీ కీ రాగిరేకు ఎట్లా వచ్చింది?' అని అడిగాడు. ఆయన ఒక పబ్లిషర్. ఆయనను నేను కంతుడనీ, జయంతుడని పిలుస్తూ ఉంటాను.

'ఇటీవల రాజమండ్రి నించి ఒక రచయిత నా దగ్గిరికి వచ్చారు. ఆయన ఇది తెచ్చి ఇచ్చారు. గోదావరి తీరంలో ఇసుకలో ఈ రాగిరేకు దొరికిందట. బ్రాహ్మీ లిపిని చదవ గలిగిన వాళ్ళ చేత ఎవరి చేతనయినా చదివించమని ఇది నా చేతికి ఇచ్చి వెళ్ళి పోయారు. ఇదేదో చరిత్రకు సంబంధించింది అయి ఉంటుందని నేను వూహించాను. మీరు వ్రాసేది చరిత్ర సంబంధమైన నవలలే కాబట్టి ఇది మీకు ఇచ్చాను. ఇదేదో కథ అనుకుంటాను. మీరు కనక పరిశోధిస్తే ఈ కథ మొత్తం వెలుగులోకి రావచ్చు. ప్రయత్నించండి' అన్నారు శర్మ అనే జయంతుడు.

'దీనిలో ఉన్న పేర్లను బట్టీ, ఈ అక్షర నిర్మాణం బట్టీచూస్తే ఇది ఇప్పటికి రెండు వేలఅయిదు వందల సంవత్సరాల క్రితం గోదావరీ తీరంలో జరిగినఅద్భుతమయిన యథార్థ గాథ అనిపిస్తూంది. అది చూచి మనసు కరిగిన ఒక భావుకుడు భావి తరాలకోసం ఈ కథను రాగి రేకుల మీద వ్రాయించి గోదావరి గర్భంలో నిక్షిప్తం చేశాడు. అదృష్టం పండి ఇది మన చేతిలో పడింది. నేను తప్పనిసరిగా దీనిమీద పరిశోధన చేస్తాను. ఈ రాగిరేకు నాకు ఇవ్వండి, ప్లీజ్!' అన్నాను.

శర్మగారు మన్మథ విలాసంలా నవ్వేశాడు. 'మీ కిచ్చేందుకే నేను ఇది సికిందరాబాద్ నించి తెచ్చాను' అన్నాడు. శర్మ అనే జయంతుడుగారిని కావిలించుకుని ముద్దాడాలనిపించింది.

ఆనంద తరంగిణి అయిన మనసులో ఆ రాగి రేకును భద్రంగా దాచుకుని రాజమండ్రి వచ్చాను. దాన్ని సంపాదించిన వ్యక్తిని కలుసుకుని అది ఎక్కడ దొరికిందో దాని వివరాలు సేకరించాను. ఆయన చెప్పిన గుర్తులుబట్టి మిగిలిన రేకులుకూడా సంపాదించాలని నా ఆరాటం.

ఈ రేకు లన్నింటినీ కట్టకట్టి నదీ గర్భంలో ఎవరో దాచారు. ఆ కట్ట విడిపోయి ఈ రేకు ఎలాగ వచ్చిందో వచ్చింది. మిగిలిన రేకుల్ని సంపాదించటం అంత తేలిక అయిన సంగతి కాదు అని తెలిసికూడా ప్రయత్నం ప్రారంభించాను. నాకు కావలసిన సామగ్రి సంపాదించుకుని అదంతా ఒక కిట్‌లో సర్దుకుని వీపు మీద మోస్తూ నదీ తీరాన పాదయాత్ర చేరాను.

## లలాదేవి

ఆశ, ఆత్మ విశ్వాసము తోడుగా నా ప్రయత్నం సాగుతూంది.

ఇప్పటికి నా అన్వేషణ ప్రారంభమై వారం రోజులయింది. వారంరోజులూ ఇసుకలో నడక కావటం వించి బాగా అలిసి పోయాను.

సాయంత్రం ఆరు గంటలై పడమట సంధ్యా రాగం పరుచుకుంటున్న వేళ ఇక అడుగు ముందుకు వెయ్యటం అసాధ్యం అనిపించింది. ఒక చోట కూర్చుండి పోయాను.

ఈ వారం రోజులుగా రెండు కళ్ళను రెండు వందల కళ్ళుగా మార్చుకుని గోదావరీ తీరం గాలిస్తున్నాను అయినా, ఇంతవరకూ ఫలితం శూన్యం. నా ప్రయత్నం ఫలిస్తుందన్న ఆశకూడా అడుగంటుతూంది.

ఉత్త చేతులతో తిరిగి పోవటం తప్పని సరి అవుతుందేమో? ఆ కథ గురించి మనసు పీకుతూంది.

మాధవవర్మ ఎవరు?

యజ్ఞదత్తుని కుమార్తె అయిన గౌతమి దాక్షిణాత్య గణతంత్రాలకు నాయకురాలు ఎలా అయింది?

ఆ రోజుల్లో అశ్మక, శబర, మహిషక, భోజక, కళింగ అనే పేరు కలిగిన అయిదు గణతంత్రాలు దక్షిణాపథంలో ఉండేవి. గౌతమి ఆ గణతంత్రాలలో ఏ గణతంత్రానికి చెందిన యువతి?

ఆలోచనలో ఉండగానే బాగా పొద్దు పోయింది. కిట్టు తెరిచి ఇంత రొట్టె తిని గోదావరి నీళ్ళు తాగి

## స్వరాజ్యలక్ష్మి

ప్రాణ ప్రాణము
నా యఖండ
భువన స్వాతంత్ర్య లక్ష్మి
నమస్తే!
నీ కిప్పుడు
ముప్పదేండ్లపై మూడేండ్లా వయస్సన్న
నా ని న్నిప్పుడు
చూచుకొంచు
బ్రతుకునే
లోకాన సాగింతు
ఎంతే నైర్మల్యవు టూహాతోడను
జయస్తే!
అర్థయోషిన్మణే!
దేశము నుద్ధరించుటకు
దీక్ష వహించితి మంచు
చెప్పి
స్వార్థాశయ బుద్ధితో నడుచునట్టి
మహోన్నతులున్న భూమిలో
దేశము ఖండవించునె
అలిన్
నవతా
సమతా
నమేకతా
రాశులు.గా
నిధానములు
రాజిలు గాక
స్వరాజ్య భామినీ.
అడునా భరతఖం డాభ్యుదయార్థమ్ము
నవతా ప్రణాళికా నాట్యలక్ష్మి
ఖూడునా భువనమ్ము కొనియాడ దేశాన
మహిత చైతన్య సంపదల రాశి
పాడునా ఘన దిశావలయ మ్ము ముద
మంద
మధుర భారత గీతి మంజుపికము
ఊడునా యుగము.లెన్నో పోయినకునశే
నిరుపేద దారిద్ర్య నిగళయుగము
ఒక్కనిగొట్టి యొక్కడూరేగు వేలలో
శాంతి సంధి వచన సామరస్య
ధోరణీ మహత్వ సారాంశ
మెటులబ్బు
రమ్యభారత స్వరాజ్యలక్ష్మి.

— డాకర్ జ్ఞానానంద కవి








రగ్గు తీసి ఇసుక మీద పరిచి ఆలోచిస్తూ పడుకున్నాను.

గౌతమీ నది ఒడిలో ఆదమరిచి నిద్రపోయాను. గౌతమీ నది నన్ను జోకొట్టి నిద్ర పుచ్చింది. చరిత్ర పిచ్చి పట్టుకుని తన దగ్గరికి వచ్చిన ఒక తెలుగు వాడికి గౌతమీ నది ఇచ్చిన ఆతిథ్య మది. తెలుగు భూమిని తరంగ హస్తాలతో కావిలించుకున్న గౌతమి! కథ గురించే ఆలోచిస్తూ నిద్రపోయాను...

నా చేతి మీద చల్లగా ఏదో తగిలింది. ఆ స్పర్శకు కళ్ళు విప్పి చూశాను.

అది కలో, యథార్థమో నాకు తెలియదు. ఆ స్పర్శతో నాకు దివ్యమయిన అనుభూతి కలిగింది.

నా ఎదురుగా ఒక యువతి నిలబడి ఉంది.

ఆమె నేల మీదికి దిగి వచ్చిన మెరుపు తీగలా మల్లెచెండులా ఉంది. పెదవుల మీద చెరగని చిరునవ్వు.

'అమ్మా! ఎవరు నువ్వు?' అన్నాను.

'నేను గౌతమిని!'

'ఏ గౌతమివి? తరంగ హస్తాలతో తెలుగు దేశాన్ని కావిలించుకుని పవిత్రం చేయవచ్చిన గౌతమివా?'

'కాదు. రెండు వేల అయిదు వందల సంవత్సరాల నాడు ఆర్యుల రక్తదాహానికీ, రాజ్యకాంక్షకూ బలి అయిన గౌతమిని. అశ్మక గణతంత్రంలో పుట్టిన ఆడపడుచును.'

'అమ్మా! అశ్మక గణతంత్రం వారేగా తరవాత ఆంధ్రు లయారు?'

'అవునయ్యా! అలనాటి ఆంధ్రుల ఇంట పుట్టిన ఆడపడుచుని.'

'ఇలా వచ్చా వెందుకూ? నేను చూస్తున్నది కలా? యథార్థమా?'

'సిద్ధాంతాలకూ, మనిషి ఆలోచనా పరిధికీ అందని ఇటువంటి విషయాలు గురించి ఎందుకు ఆలోచిస్తావు? ఈ నాటి ఆంధ్రభూమి నిర్వీర్యం అయిందయ్యా! అలనాడు అశ్మకులమైన మేము ఆత్మగౌరవం కాపాడుకుందుకు ఎన్నెన్ని త్యాగాలు చేశామో తెలుసా? ఆ కథ నీకు చెప్పాలని వచ్చాను. వింటావు కదూ?'

'అమ్మా! అది నా అదృష్టంగా భావిస్తాను' అన్నాను.

గౌతమి తన చల్లని చేతిని నా కనుల మీదఆనించి, ఇక చూడు అన్నది. అవన్నీ అద్భుతమయిన దృశ్యాలు.

రెండు వేల అయిదువందల సంవత్సరాల నాటి అశ్మకులగణ తంత్ర జీవనం నా కనులకు కట్టినట్లు అయింది.

నా మనోనేత్రం వాకిలి తెరిచింది. అద్భుతమయిన ఆ దృశ్యాలు చూడటంలో నన్ను నేను మరిచాను.

* * * *

కల్లోల గౌతమి వెల్లువలై ప్రవహిస్తోంది. నడుములోతు నీటిలో నిలిచి యజ్ఞదత్తుడు సూర్యునికి అర్ఘ్యం ఇస్తున్నాడు. వృద్ధాప్యం వల్ల ఆయన తల బాగా పండిపోయింది. అయినా ముఖంలో తేజస్సు రవ్వంతకూడా తగ్గలేదు.

సూర్యునికి అర్ఘ్యమిస్తున్నా, ఆయన మనసు రాసు వెల్లువెత్తున్న సంత్రాల మీద నిలకడ లేదు.

## నా యాతనలో పక్షి

ఇంట్లో ఉన్నప్పుడు ఒంటరిగా
నా చేతిలో ఒదిగి ఉండే పక్షి
బయటికి రాగానే ఎగసి పోయేను
మళ్ళీ కంటికి కనిపించకుండా.

తిరిగి రాత్రికి ఇంటికి వెళ్ళి
విశ్రమించే వేళకు నిద్ర కొదిగీ,
తూగే కళ్ళపై లేబరువుగా
రెక్కలు వ్రాలిన మృదువైన స్పృహ.

పెదవులపై నాల్కపై గళంలో
నవ్వుగా మాటగా పాటగా
విరిసి వ్రాలేను. ఎగసేను పైకి పక్షి
నుదుటిపై నిలచేను ఉదర్కమై.

పగలంతా ప్రపంచంలో చూచిన కథ
వినిపిస్తుంది రాత్రివేళ మధ్య మధ్య
ఉదయ మయ్యేసరికే మీ ఎరుగనటు
నా చేతిలో ఒదిగి ఉంటుంది పక్షి.

కోరికకూ నిరీక్షణకూ మధ్య ఘర్షణ
ఘర్షణలో సాగేను ప్రయాణం
ప్రయాణ రూపమే మనిషి జీవితం
పక్షికి తెలిసిన ప్రపంచం నాకేం తెలుస్తుంది
ప్రవహించే నదిలో పరుగెత్తే రోజుతో
అందని పోటీతో నా యాతనలో నేను.

- మాదిరాజు రంగారావు

## ఆకాశం కరిగితే ఒట్టి నీరే....,

చూపులతో చుటేసారు నిన్ను ఉప్పెననై
అలలపై పూరేకులా తేలి తేలి జ్వాలలోనుంచి కిరణంలా
నీలో ఓ ప్రపంచం పుష్పించి, నన్ను పిలుస్తుంది కొండల
చేతులతో

వర్షం కురిసిన ప్రతి రాత్రీ
నా జ్ఞాపకాల వరదలో తడిసిన రోడ్లపైనుంచి
నడచి వస్తూంటాను నీళ్ళలో తడుస్తూ కళ్ళనిండా
హృదయాలను తాగాలన్న తపనతో
దారివెంట స్మృతుల కాంతి సంభాలు మెరుస్తున్నాయి
తెగిపోయిన కలలు, పగిలిన సిరింజీ విరిగిపోయిన
చంద్రుని బొమ్మ
ఎన్ని గాయాలు ఎదలో ఈటెలై మొలుస్తున్నాయో—
ఈ చీకటి తోటలో..
నువ్వు ఊగిన ఊయల బోసిగా ఎండిపోతున్న సముద్రంలా
ఏడుస్తూంది

ఎక్కడికి దిగిపోతున్నాయి ఈ మెట్లు
ఎక్కడికి తీసుకుపోతున్నాయి ఈ చెట్లు నీ ఆశను నాపై
గుప్పిస్తూ—

ఇంత విశాలమైన ఆకాశం
కరిగి ఒట్టి నీటి బిందువై పోయినటు
నన్ను నేను కోల్పోతున్నాను నిన్ను గాలిస్తూ ఈ
విశ్వం నిండా గాలినై

నీకు తెలుసా ఓ రహస్యం
సముద్రమంత నీ జీవితం
ఎక్కడో....ఎవరిదో ఓ పిడికెడు గుండెలోనే బందీయై
ప్రకాశిస్తూంది—

-రామా చంద్రమౌళి

మగధ నుంచి రాజ్యదాహంతో, రక్త పిపాసతో దక్షిణాపథాన ద్రవిడ గణతంత్రాలమీదికి యుద్ధానికి తరలి వస్తున్న మాధవవర్మ గురించి ఆలోచిస్తూంది. ద్రావిడ గణతంత్ర పరిషత్తుల భవితవ్యం కళ్ళ ముందు కదలాడుతూంది.

మనసు ఏకాగ్రంగా నిలవక పోవటం నించి ఆయన తాను అర్ఘ్యమిచ్చే సూర్యభగవానుని వంక దీనంగా చూశాడు.

ఉదయించే అరుణారుణ భానుబింబం కనిపించలేదు. నొసలు ముడిచి చూచాడు యజ్ఞదత్తుడు.

ఎదురుగా యవనాశ్వం మీద కరిగించిన రాగిని కమ్మెచ్చులో తీసినట్లు, పోత పోసినట్లు విగ్రహంలా కనిపించాడు మాధవ వర్మ. అతని శరీరం దృఢంగా, పొడవుగా ఉంది. అతడని తెలుస్తూనే ఉంది. మీసం మీద చెయ్యి వేసి దువ్వుతున్నాడు.

'ఎవరు నువ్వు?'

'ఆర్యుడను!'

'అది తెలుస్తూనే ఉంది. అర్ఘ్యమిచ్చేవేళ ఆదినారాయణునికి అడ్డెందుకు నిలిచావు?'

'ద్రావిడులకు ఇటువంటి ఆచారా లెందుకు?' అంటూ వికటంగా నవ్వాడు మాధవవర్మ. చెయ్యి రవంత ఎత్తి గేలి చేశాడు.

'ఆర్యులు నాగరికులనీ, ద్రావిడులు అనాగరికులనీ అంతరాలను సృష్టించింది మీరు. భగవంతుని దృష్టిలో ఆ తేడాలు ఉండవు.'

'అనార్యులైన, అనాగరికులైన మీకు భగవంతుని సృష్టిమీద వ్యాఖ్య చేసే అధికారం లేదు.'

'అర్హతలు ఒకరిస్తే వచ్చేవి కావు.'

'నే నెవరినో తెలిసి మాట్లాడుతున్నావా?'

'నీవు అనార్యుల ఆత్మగౌరవం గురించి తెలియక మాట్లాడుతున్నావని తెలిసే మాట్లాడుతున్నాను.'

'నేను మీకు ఏలికను. మగధ మహాసామ్రాజ్యాధిపతిని. చక్రవర్తిని' అంటూ సగర్వంగా చెప్పుకున్నాడు మాధవవర్మ.

అది విని చిరునవ్వు నవ్వాడు యజ్ఞదత్తుడు.

"ఈ సకల చరాచర ప్రకృతికి చక్రవర్తి ఎవరో అతడే నాకూ చక్రవర్తి! నీవూ నా వంటి ఒక మామూలు మనిషివి.'

'ప్రాణాల మీద ఆశ త్రుంచుకు మాట్లాడుతున్నావు.'

'ద్రావిడ జాతుల భవితవ్యం మీద, ఆత్మగౌరవం మీద ఆశ పెంచుకుని మాట్లాడుతున్నాను." రవంత కూడా జంకు లేకుండా సమాధానమిచ్చాడు యజ్ఞదత్తుడు.

మాధవ వర్మకు ఒళ్ళు మండిపోయింది.

చివాలున ఒరలోంచి కత్తి లాగి యజ్ఞదత్తుని మెడ మీద ఆనించాడు. క్రూరంగా నవ్వాడు.

'ఇప్పుడు చెప్పు—ఆర్యుల అవున్నత్యం గురించి' అన్నాడు.

'ఆర్యుల అవున్నత్యం గురించి నాకు తెలి

డా॥ పి.వి.కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు. దురభ్యాస
ములవలన కలిగిన నరముల
బలహీనత, సుఖవ్యాధులకు
ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ
చికిత్స కలదు ... ...
రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

తెల జుట్టును
అంతమొందించండి

జుట్టు రంగుతో కాదు. మా సువాసన ఆయుర్వేద పుష్పమాల తలనూనె తెల్ల జుట్టును సహజమైన నలుపు రంగుకు శాశ్వతంగా మార్చుతుంది. ఇది కళ్ళకు, మెదడుకు వరప్రసాదం. వెల — 1 బుడ్డి రు. 12/— లు. 3 బుడ్లు రు. 30/— లు. పోస్టేజి అదనం.

**Gautam Chikitsalaya (O.T.)**
P.O. Katri Sarai (Gaya)

మంచి పుస్తకాలు
1. జీవితరహస్యాలు:- దివ్యకామ సూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికే. రూ. 5
6. రసికస్త్రీయకథలు:- శృంగారహాస్యం. రూ. 5
7. మోసపుస్వప్నఫలితాలు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్నీ అష్టవివరాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధసాధనరహస్యాలు. రూ. 5
10. ఏదువైద్యవిధానాలు:- అన్నిరోగాలకువిధమందులు రూ. 16
11. ఆహారవైద్యము:- ప్రకృతిఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికితెలిసినమొక్కలతో రూ. 10
13. దైవదర్శిని:- బాధలవిముక్తికిదైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిధానబోధిని. రూ. 10
రూ. 20. ఆపై విలువ ఆర్డర్లకు వి.పి.పోస్టుఖర్చుఉచితం
అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోస్టేజి రూ. 4 అదనం
దేశసేవ ప్రచురణాలు
5/3 ఆర్.టి. పంజాగుట్టకాలనీ, హైదరాబాదు-4

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మద్రాసు-17.

యుడు. ఆర్యుల ఆవకాశవాదం గురించి తెలుసు.' చలించని స్వరంతో దృఢంగా చెప్పాడు యజ్ఞదత్తుడు.

మాధవవర్మ కోపంతో తానేం చేస్తున్నది మరిచాడు. బానిసగా బతకవలసిన ద్రావిడునికి ఇంత అహంభావమా? ఈ చిన్నిచిన్ని గణతంత్రాల స్వేచ్ఛా వాంఛ మగధ మహా సామ్రాజ్యాన్ని ఎదిరించి ఎంతకాలం నిలుస్తాయి? ఈ మూర్ఖుల్ని బతకనివ్వకూడదని తలపోశాడు.

చివాలున కత్తి ఎత్తి యజ్ఞదత్తుని మెడమీద వెనకపాటున ఒక దెబ్బ వేశాడు.

మెడ తెగి తల వూడి వచ్చింది. అర్ఘ్యజలం పట్టి ఉంచిన అంజలిలోనే ఆ తల తెగిపడింది. యజ్ఞదత్తుని శరీరం నిర్జీవమై పక్కకు వాలిపోయింది. అతని రక్తంతో కలిసిన గౌతమీజలాలు ఎర్రగా ప్రవహించినాయి.

ఆ దృశ్యం చూచిన మాధవవర్మకు ఆనందం కలిగింది. గణతంత్ర పరిషత్తుల రక్తంతో గౌతమీ జలాలన్నిటిని ఎర్రగా మార్చేస్తానను కుంటూ అక్కడి నించి నిష్క్రమించాడు. ఈ దృశ్యం చూచిన వారు పరుగు పరుగున వెళ్ళారు.

యజ్ఞదత్తుని కుమార్తె గౌతమి అశ్మక గణతంత్రంలోని ఉత్సాహవంతులయిన యువకులకు యుద్ధ విద్యలలో శిక్షణ ఇస్తూంది. మెరుపు వేగంతో ఖడ్గచాలనం, గురి తప్పకుండా చువ్వలు విసరటం, కుంతంతో ప్రత్యర్థుల్ని కొట్టటం నేర్పుతూంది.

ద్రావిడ గణతంత్ర మహా పరిషత్తుకు అధ్యక్షుడైన తన తండ్రి రాజ్యకాంక్షతో రక్తదాహంతో వచ్చిన ఒక ఆర్యుడి చేతిలో అసువులు కోల్పోయినాడని వినగానే కుప్ప కూలి పోయింది. గోలుగోలున విలపిస్తూ తండ్రి మృత దేహం పడి ఉన్నచోటుకు వెళ్ళింది. యజ్ఞదత్తుని శరీరం గౌతమీజలాల్లో పడి ఉంది.

ఆయన రక్తంతో కలిసి ఎర్రగా పారుతున్న గౌతమీ జలాలను చూచి ఆమె కన్నులు కడిమి పూవులయినాయి. ఆమె శరీరం అగ్ని సరస్సున వికసించిన వజ్రంలా అయింది.

'నిరపరాధి అయిన తండ్రిని వధించిన ఆర్యుడి రక్తంతో నా తండ్రికి తర్పణం ఇస్తాను. వాడి శిరస్సు గౌతమీ నది ఇసుకతిన్నెల మీద కందుకంలా దొర్లించి కాలిబంతు లాడుతాను' అంటూ భీషణమయిన ప్రతిజ్ఞ చేసిందామె.

మరునాడు అశ్మక పరిషత్తు సమావేశమయింది.

గణతంత్ర పరిషత్తుకు అధ్యక్షుడైన తండ్రి స్థానంలో కూర్చుంది గౌతమి. ద్రావిడులంతా ఎవరికి ఉచితమయిన స్థానాల్లో వారు కూర్చున్నారు.

ద్రావిడ యువతులు అధ్యక్ష స్థానంలో కూర్చుని ఉన్న తమ నాయకురాలైన గౌతమి వంక ప్రేమ పొంగారిన కన్నులతో చూస్తున్నారు.

రావలసిన వారంతా వచ్చేశాక సభ ప్రారంభమయింది. ముందుగా ఒక శతాధిక వృద్ధుడు లేచి ఉపన్యసించాడు. "యజ్ఞదత్తు నాయకత్వంలో మన అశ్మక పరిషత్తు గౌరవ ప్రతిష్ఠలు దక్షిణాపథ మంతా వ్యాపించినాయి. ఆయన మహా మేధావి. ఆర్యుల ఆగడాలకు దస్యుజాతి ఒక మహా నాయకుని కోల్పోయింది. ద్రావిడ గణతంత్ర వ్యవస్థలు సుఖశాంతులతో వర్ధిల్లటం రాజులకు కన్నెర్ర అయింది. మహిషక భోజక, శాబర, కళింగ, అశ్మక పరిషత్తులు అయిదింటిని సమైక్యం చేసి 'గణతంత్ర మహాపరిషత్తు'ను ఏర్పాటు చెయ్యాలని యజ్ఞదత్తుడు కలలు కన్నారు. పవిత్ర మయిన ఆ ఆశయం నెరవేరితే ద్రావిడ గణతంత్రాలకు యుద్ధనైపుణ్యంలో ఆరి తేరిన ఆర్యుల వల్ల ఎటువంటి ముప్పూ కలగదు. అలా జరగని నాడు ద్రావిడ గణతంత్రాల వారు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు తిలోదకాలు ఇచ్చుకో వలసిందే! అందు నించి ఉత్సాహశక్తి ఉరకలు వేసే ద్రావిడు లంతా ఏకం కండి. బొత్తరాహులయిన ఆర్యుల ఆగడాలను ఎదిరించి నిలవండి. ఈ ప్రయత్నంలో ప్రాణాలను సైతం అవసరమైతే పూచికపుల్లల్లా అర్పణ చెయ్యండి. యజ్ఞదత్తు లేని లోటు కనిపించకుండా చైతన్యశీలమయిన యువ నాయకత్వం క్రిందికి ద్రావిడ గణ తంత్రాలను చేర్చండి" అని ఉపన్యసించాడా వృద్ధుడు.

సభ రవంత సేపు కలకలం అయింది. యువ రక్తం ఉత్సాహ శక్తితో ఉరకలు వేసింది.

యువతులు కూర్చున్న దిశ నుండి 'గౌతమియే మా నాయకురాలు' అన్న కేకలు వినిపించాయి.

సభ్యులందరికీ నల్లని, ఎర్రని క్రర పుల్లలు పంచి ఇచ్చారు. ఎరుపు రంగు క్రర పుల్లల్ని చూపటం ద్వారా గౌతమి అశ్మక గణ తంత్రానికి నాయకురాలుగా ఏకగ్రీవంగా ఎంపిక అయింది.

ఆమె తక్షణమే కార్యక్రమాలు ప్రారంభించి యువశక్తిని సమీకరించింది. దాక్షిణాత్య గణతంత్రాలు అయిదింటినీ సమావేశపరచి ద్రావిడగణతంత్ర మహాపరిషత్తును ఏర్పాటు చేసి నాయకురాలు అయింది.

ఆర్యులు నౌకాయానం అనగానే భయపడతారు. తన లక్ష సైన్యాన్ని గోదావరి నది దాటించటానికి మాధవవర్మకు మూడు నెలల కాలం పట్టింది.

ఈలోగా గౌతమి ఆర్యుల్ని ఎదుర్కొనేందుకు సర్వ సన్నాహాలు పూర్తి చేసింది. శబరిమలై ప్రాంతం నించి శాబర గణతంత్రం వారు మహా పరిషత్తుకు పదివేల సైన్యం పంపారు. నవ నందధెర (నాందేడ్) నించి మహిషక గణతంత్రం వారు పది వేల సైన్యం పంపారు. కల్యాణీ ప్రాంతం నించి భోజకులు అయిదు వేలమంది వచ్చారు. కాళింగులు మన్నీలను కలుపుకుని పదిహేను వేలమంది వచ్చారు.

అశ్మకులు పదివేలమందితో కలిసిమొత్తం 'ద్రావిడ గణ తంత్ర మహా పరిషత్తు సైన్యం' ఏభై వేలు అయింది.

ఆర్యులను ఎదుర్కొని గౌతమీ నదిని దాటి రానివ్వకుండా చూడటం మహా పరిషత్తు లక్ష్యం. మహా పరిషత్తుకు తిరుగులేని ఏకైక నాయకురాలు గౌతమి అయింది.

# ఆమె నీడలు

**ఇతిహాసం** మానవుల
నిరంతర ప్రయాసాలను పేర్కొంటుంది
సాహిత్యం అతని
ఆనందాలను ప్రతిబింబిస్తుంది.
దుఃఖాలను ప్రకటించడమూ ఆనందమే.

నది తీరికగా
వంకర టింకరగా ప్రవహిస్తుంది
తుఫానుకు లేదు ఆ ఓపిక
నేరుగా పోయి ఢీకొనడమే తెలుసు

సంజె చీకట్లలో
ఆమె ముంజేయి
నా చేతిలో వ్రాలింది
రెక్కలు ముడిచి పక్షి గూటికి చేరింది.

అసెంబ్లీ సభ్యురాలుగా
ఆమె అయిదేళ్ళు కూర్చున్నది
నోరు ఎన్నడూ మెదపలేదు,
టీ టేబిల్ వద్ద తప్ప.

సినిమాలో ముందు బెంచీలో
ఆమె కూర్చున్నది.
కాని పూలచెండు
జడలో తురిమింది
పూల అందాలు వాసనలు నావి.
సౌమ్య మాత్రము ఆమెది.

వీపంతా కనబడే జాకెట్టు తొడిగి
సభలో కూర్చున్నది నా ముందు.
ఇక అడగకండి దయచేసి
సభలో ఏమి జరిగిందో

ఆమె ముఖ పౌర్ణమిని
వేదికపై ఉన్నవారికి ఇచ్చింది.
కబరి అమావాస్యను
వెనక ఉన్నవారికి ఇచ్చింది.

దశకుమార చరిత్ర,
కాదంబరి, హర్ష చరితం
కలవు సంస్కృతములో వచన కావ్యాలు
సలిగిన సంస్కృతపు బాటను అనుసరించిన
తెలుగు పాత కవులు—
తెలుగులో ఏల వ్రాయలేదో
వచన కావ్యాలు?

ఆమెతో ఏకీభవించడములో
లేదు సరదా.
వ్యతిరేకించినప్పుడే విజృంభించేది.
అగ్నిస్ఫులింగాలను, కణాలను
చర్చలో విరజిమ్మేది.

కొన్ని వేళల ఆకసము
తన దినములకు సిగ్గుపడుతుంది.
మబ్బు బట్టల తొడిగి
విలాసాల సోకును చూపుతుంది.

**- బెజవాడ గోపాలరెడ్డి**

---

అప్పుడప్పుడు చల్లని తరంగ హస్తాలతో ఆంధ్రదేశాన్ని పరిష్వంగం చేసుకొన్న గౌతమీ నది కల్లోల గౌతమి అయింది. ఆర్య అనార్య సంగ్రామం ప్రారంభమయింది.

తప్పెట్లూ, చౌకట్లూ గండు మారి రొద పెట్టారు.

మాధవవర్మ యుద్ధ విద్యలతో ఆరితేరిన ఆర్య సంతతివాడు కావటం నించి తన లక్ష సైన్యాన్ని రెండు గవ్యూతుల దూరంలో అర్ధ చంద్ర వ్యూహం రచించాడు.

గౌతమికి వేగిరావులు ఈ వార్తను చేరవేశారు.

ఆమె అర్ధ చంద్ర వ్యూహాన్ని పొడిచేందుకు త్రిశూల వ్యూహం పన్నింది. త్రిశూలం అర్ధ చంద్ర వ్యూహాన్ని రెండు కొసల మీదనూ, మధ్య భాగంలోనూ పొడుస్తోంది.

రాజులకు తమ శరీరాల్నీ, ఆత్మల్నీ అమ్ముకున్నవి మగధ సైన్యాలు. ప్రాణ రక్షణ కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్నది ద్రావిడ సేనలు.

ఆర్యులది కుటిలయుక్తి.

ద్రావిడులది ఉత్సాహ సమరశక్తి.

రాచరిక వ్యవస్థకూ, గణతంత్ర పరిషత్తుకూ పోరాటం ప్రారంభమయింది.

నెలరోజులు యుద్ధం జరిగాక ద్రావిడులు తాను అనుకున్నంత అనాగరికులు, అమాయకులు కారనీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకునేందుకు వారిలో ప్రతి ఒక్కరూ ప్రాణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారనీ గ్రహించాడు మాధవవర్మ. నెలరోజుల్లో పది వేల సైన్యం మూచ నుగ్గు అయింది.

వ్యూహాన్ని మార్చితే తప్ప తానింక యుద్ధం చేసే అవకాశాలు లేవని గ్రహించాడు మాధవవర్మ.

తన సైన్యం జన సంఖ్యలో అధికంగా ఉంది కాబట్టి ద్వంద్వ యుద్ధమయితే తనకు అనుకూలమని భావించాడు.

ద్వంద్వ యుద్ధం ప్రకటించాడు.

ద్వంద్వ యుద్ధంలో పాటించవలసిన నిబంధనలు ఏవీ ద్వంద్వ యుద్ధంలో పాటించవలసిన పని లేదు. ఒకరిమీద పదుగురైనా యుద్ధం చెయ్యవచ్చు. ఆయుధం లేకపోయినా చంపవచ్చు. భారతంలో అభిమన్యుని వధ అలాగే జరిగింది.

ద్వంద్వ యుద్ధంలో ఆయుధాలు ఉపయోగించే విషయంలో కూడా నియమ నిబంధనలు ఏమీలేవు. ఆడవాళ్ళు మొక్కజొన్నలు దంచే రోకళ్ళతోనూ, తృతీయ ప్రకృతి కలిగిన వాళ్ళు మిరియపు పొడి ఒడిలో పోసుకుని ప్రత్యర్థుల కళ్ళలో విదిలిస్తూ యుద్ధం చెయ్యవచ్చు. ఆముదాలు గానుగ పట్టే తెడ్లు తీసుకుని కొందరు యుద్ధానికి వచ్చారు.

గౌతమి ఒక చేతిలో కుంతము, మరొక చేతిలో రాగోల పట్టుకుని, వీపున చిరచిరలాడే పింగిణిలో చువ్వీలు బిగించి నడుము పటకాలో పట్టాకత్తి చెక్కి యుద్ధానికి వచ్చింది.

ఆరు రోజులు రాత్రింబవళ్ళు యుద్ధం సాగింది.

సైన్యాన్ని దళాలుగా విభజించి కొన్ని దళాలను రాత్రివేళల్లోనూ, కొన్ని దళాలను పగటివేళల్లోనూ యుద్ధ రంగానికి పంపుతున్నారు.

గౌతమి ఈ ఆరు రోజులూ రాత్రింబవళ్ళు యుద్ధం చేసి బాగా అలిసిపోయింది.

ఏడవనాటి ఉషోదయాన గుర్రం మీద కూర్చుని కత్తి విసురుతూ కనిపించాడు మాధవవర్మ.

గౌతమీతీరంలోని ద్రావిడగణతంత్రాల ప్రశాంత జీవనంలో ఈ కల్లోలాన్ని సృష్టించిన వాడు అతడే! తండ్రి సూర్యునికి అర్ఘ్యం ఇస్తూ ఉంటే వీర మర్యాదనూ, సిగ్గునూ విడిచి హత్య చేసిన వాడు అతడే! అతడే ఆర్యుడు. రాజ్యవిస్తరణ కాంక్షాపరుడు. రక్తపిపాసి. దాక్షిణాత్య భూములు ద్రావిడ రక్తంతో తడిసిన దతని వల్లనే!

స్త్రీలు తమ శరీరాల్ని, కళలు తమ ఆత్మల్నీ, పురుషులు తమ పరాక్రమాన్నీ అమ్ముకుని జీవించే ఆర్య సంస్కృతిని దక్షిణాపథంలో ప్రచారం చెయ్య వచ్చాడు. నీచుడు!

గౌతమి నేత్రాలు పౌరుషంతో, ప్రతీకారదాహంతో విశాలం అయినాయి. ముఖం కోపంతో కందిపోయి మందారమే అయింది.

చువ్వీ బెగిలా గురిచూచి సువ్వన విసిరింది. అది వెళ్ళి మాధవ వర్మ గుర్రాన్ని తాకింది. అది మేలు జాతి యువనాశ్వం. సకిలిస్తూ ముందు రెండు కాళ్ళనూ ఎత్తి వెనకకు తూలి పడిపోయింది. దాని ప్రాణాలు అనంత విశ్వంలో విలీనం అయినాయి.

'అరెరే! ఆర్యుడా! నిలువు, నిలువు' అంటూ అతని మీదికి మృత్యుదేవతలా లంఘించింది గౌతమి.

మబ్బు లోంచి జారి వచ్చిన మెరుపు తీగ మీద పడుతున్నట్లుగా భయపడి పోయ్యాడు మాధవవర్మ.

---

**ఋణం**

**మనం అనుభవించే సుఖాలు మన స్వంతం కాదు—అవి భగవంతుని దగ్గర మనం అరువు తీసుకున్నవి**

—రూథర్‌ఫోర్డ్

---

'ఆర్యుడా! గౌతమీతీరం వీరులకు గొడ్డు పోయిందనుకుని వచ్చావా ?' అంటూ అవహేళన చేసింది గౌతమి.

'ఆడదానివి—అరక దున్ని ఆముదాలను పండించు కోక అనిలో కాలు పెట్టవెందుకూ?' అన్నాడు మాధవవర్మ.

'ఆర్యుడా! ఆడది ఆడది అంటున్నావు. మీ రాచరికపు వ్యవస్థలో ఆడదంటే బొమ్మ. మా ద్రావిడ గణతంత్రాల్లో ఆడదంటే బొమ్మకాదురా, అమ్మ! తెలిసిందా? సర్వ తంత్ర స్వేచ్ఛా పరతంత్రమయిన మా గణతంత్ర వ్యవస్థలలో ఆడదానికి అటువంటి స్థానం ఉంది. ఇది మాతృస్వామికం. ఆర్యుల నాగరికతతో ఆడవాళ్ళు తమ శరీరాల్నీ, ఆత్మల్నీ అమ్ముకుని బానిసలయారు. అయినా, నిన్ను కన్నం దుకు అడ్డురాని ఈ ఆడతనం, నీకు బువ్వ పెట్టి లాలించి పెంచి పెద్ద చేసేందుకు అడ్డు రాని ఈ ఆడతనం, నీతో రమించి పిల్లల్ని కని నీ వంశాన్ని ఉద్ధరించేందుకు అడ్డురాని ఈ ఆడతనం ఈ యుద్ధ రంగంలో అడ్డు వచ్చిందా? లే! లేచి కత్తి పట్టు. నీ మగ పోడిమి ఏమిటో ఈ మగువ ముందు కత్తి పట్టి నిలిచినప్పుడు తెలుస్తుంది' అన్నది గౌతమి.

మాధవవర్మ కళ్ళ ముందు మెరుపులు మెరిసినాయి. ఆమె ధైర్య సాహసాలను చూచి మానసికంగా క్రుంగి పోయినాడు.

ఆమెకు వెన్నిచ్చి గౌతమీ తీరం వంక పారి పోవటం ప్రారంభించాడు. అంత దూరం నించి యుద్ధ కండూతితో వచ్చిన మాధవవర్మ ఇంత తేలికగా పారిపోతాడని గౌతమి వూహించ లేదు.

ఆత్మగౌరవం తాకట్టు పెట్టి అయినా సరే ప్రాణాలను కాపాడు కోవాలనుకునే ఈ పంద—లక్ష సైన్యానికి నాయకుడు ఎలా కాగలిగాడో ఆమెకు అర్థం కాలేదు.

నాయకుడు కావటం పరాక్రమం నిరూపించు కుని కాదనీ, ఆర్యులకు అది కేవలం వంశపారం పర్యపు హక్కుమాత్రమే నని స్వేచ్ఛాగణతంత్రాలలో పెరిగిన ఆమెకు ఆ క్షణంలో స్ఫురించ లేదు.

ఇటువంటి పిరికిపంద నాయకత్వంలో ఉన్న ఆర్యజాతిని చూచి ఆమె జాలి పడింది. జాలివల్ల ప్రతీకారం రవంత పట్టు సడలింది. వెన్నంటి తరిమి ఉంటే అర్ధగవ్యూతి దూరంలో మాధవ వర్మ ఆమెకు చిక్కేవాడు. కాని, గౌతమి ఆ ప్రయత్నం చెయ్యలేదు. ఆడది ఆడది అని అప హసించిన వాడు అలా వెన్నిచ్చి పారిపోతూ ఉంటే ఆశ్చర్యంతోనూ, జాలితోనూ చూస్తూ నిలబడి పోయింది.

మాధవవర్మ తన స్కంధావారంలో సురక్షిత మయిన స్థానంలోకి వచ్చి హాయిగా నిట్టూర్చాడు.

లెక్క చూచుకుంటే ఇరవై వేలమంది హతు లయ్యారు. మరొక ఇరవై వేలమంది క్షతగాత్రు లయారు. గుండె అవిసి పోయింది. వెంటనే గోదా



నది ఉత్తర తీరానికి వెళ్ళిపోతాననీ, యుద్ధం తన పక్షం నించి ఆపి వేస్తున్నాననీ రాయబారం పంపాడు. అతడిని చక్రబంధంలో ఇరికించాలనీ, అలా చెయ్యకపోతే ఆర్యులకు బుద్ధిరాదనీ, మళ్ళీ సైన్యాలను పోగు చేసుకుని రెండవసారి దండయాత్రకు రాగలడనీ ద్రావిడులంతా హెచ్చరించారు. అయినా గౌతమి పట్టించుకోలేదు.

'సిరికిపందను పారిపోనివ్వండి' అన్నది.

'మరి నీ ప్రతిజ్ఞ మాట ఎలా?' అని అడిగాడొక వృద్ధ ద్రావిడుడు. రవంత సేపు శూన్యంలోకి చూచింది గౌతమి.

'తాతా! నా ప్రతిజ్ఞ కోసం మళ్ళీ యుద్ధం పెట్టి ద్రావిడ జాతి రక్తంతో ఈ నేలను తడపలేను' అన్నది. ఆమె కనుకొలుకుల నించి రెండు నీటి బిందువులు జారి పడినాయి.

మాధవవర్మకు శ్వేత పతాకం చూపించారు. అతడి తిరోగమనానికి కొన్ని నావల్ని కూడా సాయం చేశారు ద్రావిడులు.

అవతలి ఒడ్డు చేరాక హాయిగా నిట్టూర్చాడు మాధవవర్మ. ఊపిరి ఉండగా మళ్ళీ ఈ గౌతమి నది దాటాలనే ప్రయత్నం చెయ్యకూడదని చెంపలు వేసుకుని ప్రతిజ్ఞ చేశాడు. స్కంధావారంలో తన గుడారంలో విశ్చింతగా నిద్ర పోయాడు చాలారోజుల తరవాత.

గోదావరి తీరాన ఇసుక పర్రలలో దండు విడిసి ఉంది. బాగా నిద్రలో ఉండగా అతని గుండె తట్టి లేపారు ఎవరో. అతడు కలతపడి లేచాడు. భద్రకాళిలా కనిపించింది గౌతమి.

'నువ్వా, గౌతమీ?' అన్నాడు భయంతో నోరు తెరిచి

'అవును, నేనే!'

'ఎందుకొచ్చావు? సంధి కుదిరిందిగా?'

'ఆర్య—అనార్య సంగ్రామం సంధితోనే ముగిసింది. కాని, నా తండ్రిని అక్రమంగా చంపావు నువ్వు. అందుకు ప్రతీకారం చేస్తానని నేను ప్రతిజ్ఞ చేశాను. అది నెరవేర్చుకోవాలి.'

'ప్రతీకారమా? గౌతమీ! కావాలంటే ఎంత బంగారమయినా ఇస్తాను. నా మొత్తం సైన్యాన్ని నీ స్వాధీనం చేస్తాను. కావాలంటే మగధ మహా సామ్రాజ్యానికి నిన్ను చక్రవర్తిని చేస్తాను. నాకు ప్రాణదానం చెయ్యి' అన్నాడు భయంతో వణికిపోతూ.

గౌతమి అతని ప్రాణభయం చూచి తేలికగా నవ్వింది.

'ఆర్యుడా! నా తండ్రి ఆత్మతృప్తి కన్నా చక్రవర్తి పదవి నాకు గొప్పదనుకున్నావా? మనుషులను బానిసలుగా మార్చే అరాచరికపు నాయకత్వం నాకు వద్దు. చివరిసారిగా దైవాన్ని తలుచుకుని చేసిన తప్పులకు పశ్చాత్తాప పడు' అన్నది గౌతమి.

'నన్ను చంపినా, ఈ స్కంధావారంలోంచి నువ్వు దాటి పోలేవు. నన్ను బతికించు. నిన్ను బతికించి ఈ స్కంధావారం దాటిస్తాను. సురక్షితంగా నువ్వు గౌతమి దక్షిణతీరం చేరుకో' అంటూ బేరం పెట్టాడు మాధవవర్మ.

# దేశమా

**దేశమా !**

నీకు పేదలంటే ద్వేషమా?
దేశమా!
నీకు ధనికులంటే సంతోషమా?
దేశమా!
ఉన్నదంటే దోషమా?
దేశమా!
రామ రాజ్యం వల్లెవేస్తూ
నెత్తుటేరుల స్నానమా?
దేశమా!
పాతివ్రత్యం కథలు చెపుతూ
పడతి మానం దానమా?
దేశమా !
కష్టజీవుల కడుపు కొడుతూ
సామ్యవాదం గానమా?
అంటూ...వినిపిస్తూంది పాట.

అదాటున లేచి
రాత్రి సరసాల సందడిలో
నలిగిన మనసును సరిచేసి
ప్రణయపు గుర్తులు కనిపించకుండ
ఒంటినిండ కప్పుకొని
తలుపు తీసి చూశాను.

మా పెరట్లో
తుమ్మ చెట్టు కొమ్మల్లోంచి
కాకి గూడు పక్కన పొంచి
పాడుతోంది కోకిల
కొందరి గుండెల్లో కన్నీరు కారగా
కొందరి మనసులు ఉంపారగా

లేత ఆకులు మేసి
కంఠాన్ని పంచమ స్వరానికి మేళవింపు చేసి
వసంతానికి స్వాగతం పలికే కోకిల
గుడ్లు పెట్టి పొదగలేని పోకిల.

**-రాజు**

గౌతమికి జుగుప్స కలిగింది.

'ఛీ! ప్రాణాలను కాపాడుకోవటం ఒక్కటే బ్రతుకు పరమార్థం అయితే, ఆ బ్రతుకు ఎంత నీచమయింది!' అంటూ ఒరలోంచి కత్తి లాగి ఒక్క దెబ్బతో అతని తల నరికి వేసింది.

జలతంత్రంలోంచి చిమ్మినట్లు అతని శరీరంలోంచి రక్తం చిమ్ముతూంది. అంజలినిండా ఆ రక్తం పట్టి గౌతమీ నదీజలాల వంక పరుగు తీసింది గౌతమి. ఆర్యసైన్యాలు ఆమెను గుర్తించినాయి. వెనకపాటు నించి వచ్చిన ఆర్యుల ఆయుధాలు ఆమె శరీరాన్ని తూట్లు పొడిచి జల్లెడ చేశాయి.

ఆమె తూలుకుంటూ వెళ్ళి ఆ అంజలిని గౌతమీ జలాల్లో ముంచి ఆఖరి శ్వాస విడిచింది.

గాలి విసురుకు నాకు మెలకువ వచ్చింది. శరీరమంతా తేలిక అయినట్లు అనిపించింది. ఈ వారం రోజులుగా రాగి రేకులకోసం పడిన శ్రమ అంతా క్షణంలో మర్చిపోయాను.

ఆర్యుల రాజ్యదాహానికి స్వేచ్ఛా ప్రియులయిన అనార్యులు ఇచ్చిన జవాబు ఏమిటో నాకు అర్థమయింది.

రాగిరేకుల కోసం వెతకటం ఇక అనవసరమనిపించింది. తెలుగు తల్లి పైట చెంగులా ఉన్న గోదావరి ఇటువంటి కథల్ని ఎన్నింటిని తన గర్భంలో దాచుకుందో? ఏ రచయిత ఆ కథల్ని వెలికితీసి అక్షర వర్షంగా తన కలంలోంచి కురిపిస్తాడు?

ఆలోచిస్తూ భారంగా అడుగులు వేస్తున్నాను. కాలికి ఏదో గుచ్చుకున్నట్లు అనిపిస్తే వంగి చూశాను. రాగిరేకులు! నాకు కావలసినవి అవే! నాకు పట్టరాని ఆనందం కలిగింది. ★

